# Kunalmma Padaalu Compilation by Smt.I Pramila Kumari

## కూనలమ్మ పదాలు

ఎవరీ కూనలమ్మ? ఏమిటి పదాలు ? వీటి కదా కమామీషూ ఏ సూతుడైనా శౌనకాది మహామునులకు ఎప్పుడైనా చెప్పాడా ?

తర తరాలనించి ప్రచారంలో వున్న ఈ పదాలను శ్రీ వేటూరి ప్రభాకర శాస్త్రిగారు సేకరించి **1930** లో తన బాల భాషలో ప్రచురించారు. కూనరాగాలు, తీస్తున్నాడని మధ్యాంధ్ర దేశ మందున్న కూనలమ్మసంగీతాలు తీస్తున్నా డని దత్త మండలమందున్న వాడుకలో నానుడి పలుకు వుంది. ఈ క్రింది పదాలను బట్టి ఈ నానుడి పుట్టింది. అరవములో అవ్వయ్యార్ పదములకు వున్న ప్రఖ్యాతి ఈ కూనలమ్మ పదాలకు వున్నది.

### ఇంట్లో

జపతపంబులకన్న
చదువు సాములకన్న
ఉపకారమే మిన్న
ఓ కూనలమ్మ

అన్నమిచ్చిన వాని
నీలి నిచ్చిన వాని
నపహసించుట హాని
ఓకూనలమ్మ

మగని మాటకు మాటీ
కెదురు పల్కెడు బోటి
మృత్యుదేవత సాటి
ఓ కూనలమ్మ

Join Telugu Bhakti Pages group to get updates.
Click http://groups.yahoo.com/group/TeluguBhaktiPages/

కాపువాడే రెడ్డి
గరిక పోచే గడ్డి
కానకుంటే గుడ్డి
ఓ కూనలమ్మ

కవితా రసపు జల్లు
ఖడ్గాల గల గల్లు
కరణాలకే చెల్లు
ఓకూనలమ్మ

దుర్యోధనుడు భోగి
ధర్మరాజొక జోగి
అర్జునుండే యోగి
ఓకూనలమ్మ

భీష్ముడనుభవశాలి
భీముడు బలశాలి
కర్ణుడే గుణశాలి
ఓ కూనలమ్మ

ఆడి తప్పిన వాని
నాలి నేలని వాని
నాదరించుట హాని
ఓకూనలమ్మ

ఈ ఎనిమిదిన్నీ ప్రచారంలో వున్న పాత కూనలమ్మ పదాలు.

కృష్ణశ్రీ గారు కూనలమ్మ పాట ఒకటే నీతి సంబంధించిన పాట. కూనలమ్మ పార్వతీదేవి కూతుళ్ళూ, కామేశ్వరీ దేవికి తోబుట్టువులూ అయిన అక్కలకు కాపకు పోతురాజునకు భార్య ! అని

Join Telugu Bhakti Pages group to get updates.
Click http://groups.yahoo.com/group/TeluguBhaktiPages/

అన్నారు.  నేదునూరి గంగాధరంగారు గుంటూరు, నెల్లూరు ప్రాంతాలలో కూనలమ్మ పదాలు ప్రఖ్యాతిగా వుంటాయి అని అన్నారు.

కూనలమ్మ పదాలంటే కూనలమ్మ వ్రాసిన పదాలని అర్థం చెప్పడం కన్న కూనలమ్మ పై ఎవరో వ్రాసిన పదాలనే అర్థం సముచితం.

ముమ్మాటికి

కూనలమ్మ పదాలు
వేన వేలు రకాలు
ఆరుద్రదే వ్రాలు
అంటాడు శ్రీశ్రీ

కూనలమ్మ పదాలు
లోకానికి సవాలు
ఆరుద్ర చేవ్రాలు
అంటాడు శ్రీశ్రీ

కూనలమ్మ పదాలు
కోరుకున్న వరాలు
ఆరుద్ర సరదాలు
అంటాడు శ్రీశ్రీ

ఆరుద్ర కూనలమ్మ పదాలు  ప్రతి పదరమణీయం.  పద పద చమత్కారం.  సమకాలిక జీవితం మీద చురుకైన ఎసుర్లతో కరుకైన కసుర్లతో ఈ పదాలు రసప్రదాలు.

## కూనలమ్మ పదాలు

## ఆరుద్ర

1. చిన్ని పాదములందు
చివరి ప్రాసల చిందు
చేయు వీనుల విందు
ఓ కూనలమ్మ

Join Telugu Bhakti Pages group to get updates.
Click http://groups.yahoo.com/group/TeluguBhaktiPages/

**2.** పెను సమాసము లున్న
పెద్ద వృత్తము కన్న
చిన్న పదమే మిన్న
ఓ కూనలమ్మ

**3.** నీవు పలికిన రీతి
నేను పాడెద నీతి
నీకు చెందుత ఖ్యాతి
ఓ కూనలమ్మ

**4.** పన్ను వేయని ప్రభుత
పన్ను హ్యూమరు కవిత
ప్రజల కెంతో మమత
ఓ కూనలమ్మ

**5.** ఈసు కన్నుల దోయి
చూచు చెడుపుల వేయి
గుడ్డి ప్రేమే హాయి
ఓ కూనలమ్మ

**6.** లంచ మనియెడి పట్టి
మంచ మేమిటి గట్టి
ఇనుప మేకుల తొట్టి
ఓ కూనలమ్మ

**7.** తాను మెచ్చిన కొమ్మ
తళుకు బంగరు బొమ్మ
వలపు గుడ్డి కదమ్మ
ఓ కూనలమ్మ

**8.** మనసు తెలుపని భాష
మంచి పెంచని భాష
ఉత్త సంద్రపు ఘోష

Join Telugu Bhakti Pages group to get updates.
Click http://groups.yahoo.com/group/TeluguBhaktiPages/

ఓ కూనలమ్మ

9. కొంత మందిది నవత

కొంత మందిది యువత

కృష్ణశాస్త్రిది కవిత

ఓ కూనలమ్మ

10. రెండు శ్రీల ధరించి

రెండు పెగ్గు బిగించి

వెలుగు శబ్ద విరించి

ఓ కూనలమ్మ

11. పెరిగె ఇనకమ్ టాక్సు

పెరిగె సూపర్ టాక్సు

టాక్సు లేనిది సెక్సు

ఓ కూనలమ్మ

12. మిసిమి మెచ్చెడు తులువ

పసిడి కిచ్చును ఎలువ

నాకు చాలును చెలువ

ఓ కూనలమ్మ

13. కొంటెబొమ్మల బాపు

కొన్ని తరముల సేపు

గుండెవుయ్యేల నూపు

ఓ కూనలమ్మ

14. జాలి కరుణలు మాని

ఆలి నేలని వాని

జోలి కెళితే హాని

ఓ కూనలమ్మ

15. భాగవతమున భక్తి

భారతములో యుక్తి

Join Telugu Bhakti Pages group to get updates.
Click http://groups.yahoo.com/group/TeluguBhaktiPages/

రామకథయే రక్తి

ఓ కూనలమ్మ

16. బహుదినమ్ములు వేచి

మంచి శకునము చూచి

బయలు ఁదేరఘు హా – చ్చి

ఓ కూనలమ్మ

17. అంతు చూసేవరకు

అకట ! ఆంధ్రుల చురుకు

నిలువ వుండని సరకు

ఓ కూనలమ్మ

18. మరచె చేసిన మేలు

చరచె పోరికి కాలు

వాడు చైనా వ్రాలు

ఓ కూనలమ్మ

19. పేదలే కానిమ్ము

ప్రభువులే కానిమ్ము

చివర కవరా దుమ్ము

ఓ కూనలమ్మ

20. చెరకు రసముల వూట

చిన్న యత్వపు తేట

యోగి వేమన మాట

ఓ కూనలమ్మ

21. పిలిచినప్పుడు రాదు

వెడలిగొట్టిన పోదు

వనిత తీయని చేదు

ఓ కూనలమ్మ

22. భార్య పుట్టిన రోజు

Join Telugu Bhakti Pages group to get updates.
Click http://groups.yahoo.com/group/TeluguBhaktiPages/

భర్త మరచిన రోజు
తగ్గె ననుకో మోజు
ఓ కూనలమ్మ

23. కురులు దువ్వ విధాన
చెలుని దువ్వెడి చొన
నిజముగా నెరజాణ
ఓ కూనలమ్మ

24. తేరగా సిరులొచ్చి
తెలివి తేటలు చచ్చి
పెరుగు పదవుల పిచ్చి
ఓ కూనలమ్మ

25. గద్య సుమముల నుండి
కావ్య మధువులు పిండి
పంచి పెట్టెను దండి
ఓ కూనలమ్మ

26. అతివ పురుషుని దీటు
అనుచు సభమున చాటు
ఆడ కాన్సో నాటు
ఓ కూనలమ్మ

27. గడ్డి పోచలు పేని
గట్టి ఏనుగు నేని
కట్టువాడే జ్ఞాని
ఓ కూనలమ్మ

28. ఎద్దు నెక్కెను శివుడు
గెద్దపై మాధవుడు
ఘనుడు మన మానవుడు
ఓ కూనలమ్మ

Join Telugu Bhakti Pages group to get updates.
Click http://groups.yahoo.com/group/TeluguBhaktiPages/

29. తెల్ల వారల హజము
తెల్ల వారుట నిజము
లేచె నీగ్రో ప్రజము
ఓ కూసలమ్మ

30. కటిక మూర్ఖుల క్రొవ్వు
కరగ జేసెడు నవ్వు
పాప చల్లని నవ్వు
ఓ కూసలమ్మ

31. కొసరు తేనెల వంటి
కథలు కుత్తుక బంటి
నింపు కొడవటి గంటి
ఓ కూసలమ్మ

32. వెన్న మీగడ పాలు
వెలది సౌందర్యాలు
బాలకృష్ణుని పాలు
ఓ కూసలమ్మ

33. పుణ్య గాథల బూతు
బూజు పట్టెను ట్రూతు
అంతు చికూదు లోతు
ఓ కూసలమ్మ

34. గ్రోలెనే స్తన్యమ్ము
గ్రుద్దెనే రొమ్ము
వాడె పో దైవమ్ము
ఓ కూసలమ్మ

35. భక్తి తేనెల యేరు
పసిడి కలల బిడారు
కలిసి పోతన గారు

Join Telugu Bhakti Pages group to get updates.
Click http://groups.yahoo.com/group/TeluguBhaktiPages/

ఓ కూసలమ్మ

**36.** తగిన సమయము చూచి

తాను వేయును పేచి

పోలిటిక్సుల బూచి

ఓ కూసలమ్మ

**37.** చెలుల చీరలు దోచి

చెల్లి చీరను గాచి

చేసెనే లాలోచి

ఓ కూసలమ్మ

**38.** పరుల ఇంటను పెరిగె

పరుల పడతుల మరిగె

పరతత్త్వమై సురిగె

ఓ కూసలమ్మ

**39.** బండి కూల్చెను తొల్లి

బండి తోలెను మళ్ళి

దండి ఊసర వెల్లి

ఓ కూసలమ్మ

**40.** మేనమామకు యముడు

మేనయత్తకు మరుడు

ఘనుడు కద మాధవుడు

ఓ కూసలమ్మ

**41.** ఏక పత్నీ వ్రతము

ఎలుగెత్తు మన మతము

వేల్పు భార్యలో ? శతము

ఓ కూసలమ్మ

**42.** పాలకోసము రాళ్ళు

భరియించుమను వాళ్ళు

Join Telugu Bhakti Pages group to get updates.
Click http://groups.yahoo.com/group/TeluguBhaktiPages/

తాము పంచరు పళ్ళు

ఓ కూనలమ్మ

43. లంచ మనియెడి ఉప్పు

క్లార్కు తింటే తప్పు

ఘనుడు తింటే మెప్పు

ఓ కూనలమ్మ

44. హాస్య మందున అబుణ

అందెవేసిన కరుణ

బుడుగు వెంకట రమణ

ఓ కూనలమ్మ

45. ఆ పరేషను శిక్ష

ఆయుధమ్ముల భిక్ష

ప్రక్కవాడికి కక్ష

ఓ కూనలమ్మ

46. కొత్త పెండ్లము పండు

గొడ్డు కారము మెండు

తీపి యను హస్పెండు

ఓ కూనలమ్మ

47. గుండెలో శూలమ్ము

గొంతులో శల్యమ్ము

కూళతో స్నేహమ్ము

ఓ కూనలమ్మ

48. అతడు - ఆమె ల ఫైటు

అతివ ఛాన్సులు బ్రైటు

ఆడదెపుడు రైటు

ఓ కూనలమ్మ

49. కొత్త మీద జుగుప్స

Join Telugu Bhakti Pages group to get updates.
Click http://groups.yahoo.com/group/TeluguBhaktiPages/

కొలది ప్రాతకు వీప్స
విశ్వనాథకు లిప్స
ఓ కూసలమ్మ

50. ఆలు మగల లడాయి
అంత మొందిన రేయి
అనుప మానపు హాయి
ఓ కూసలమ్మ

51. అయిదు రోజులు వేస్టు
అగుట కెయ్యది బెస్టు
చూడుము క్రికెట్ టెస్టు
ఓ కూసలమ్మ

52. బ్రూటు కేసిన ఓటు
బురదలో గిరవాటు
కడకు తెచ్చును చేటు
ఓ కూసలమ్మ

53. తీర్చినట్టి బకాయి
తెచ్చిపెట్టును హాయి
అప్పు మెడలో రాయి
ఓ కూసలమ్మ

54. హరుడు అధికుడు కాడు
నరుడు అల్పుడు కాడు
తమకు తామె ఈడు
ఓ కూసలమ్మ

55. ఈ పదమ్ముల క్లప్తి
ఇచ్చింది సంతృప్తి
చేయనిమ్ము సమాప్తి
ఓ కూసలమ్మ

Join Telugu Bhakti Pages group to get updates.
Click http://groups.yahoo.com/group/TeluguBhaktiPages/